సూర్య 18వ వసంతంలోకి...
www.suryaa.com
ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం 18, ఏప్రిల్ 2025 8 పేజీలు



# ప్రజల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా భూభారతి అమలు

**జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్**



కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)- రాష్ట్రంలో ప్రజల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపటమే లక్ష్యంగా ప్రభుత్వం భూభారతిని ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. భూభారతి పోర్టల్ అమలులో భాగంగా గుండాల మండలం ఆళ్లపల్లి గ్రామం రైతు వేదికలో భూభారతి చట్టం -2025 అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

2లో





# కీకారణ్యంలో పర్యటించిన జిల్లా పోలీస్ బాస్

- పూసుగుప్పకు బుల్లెట్ బండిపై....
- ఎల్ డబ్ల్యూ ఈ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనుల పరిశీలన
- ఆదివాసీలకు అండగా ఉంటాం
- మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి రావాలి

చర్ల, సూర్య (మేజర్ న్యూస్)- ప్రజలకు ఉపయోగపడే ఏ అభివృద్ధి కార్యక్రమాన్నైనా ముందుండి పూర్తి చేయడానికి పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని భద్రాద్రి జిల్లా పోలీస్ బాస్ ఎస్పీ రోహిత్ రాజ్ అన్నారు. చర్ల మండలంలోని మారుమూల ప్రాంతమైన పూసుగుప్ప గ్రామ శివారు నుండి చత్తీస్గడ్ రాష్ట్ర సరిహద్దు వరకు నూతనంగా నిర్మించిన బీటీ రోడ్డును గురువారం ఎస్పీ రోహిత్ రాజు పోలీస్ అధికారులతో కలిసి సందర్శించారు. మావోయిస్టుల ఉనికి ప్రశ్నార్థకంగా మారిందని ఈ ప్రాంతంలో వారి ప్రభావం లేదని తెలిపేందుకు మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన పూసుగుప్పకు ద్విచక్ర వాహనంపై వచ్చిన ఎస్పీ మార్గమధ్యంలో నిర్మిస్తున్న కల్వర్టులను, కాజ్ వే లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ చర్ల మండలానికి సరిహద్దున ఉన్న చతిస్గడ్ రాష్ట్రం రాంపురం, భీమారం, పూజారికాకేర్ గ్రామాల ఆదివాసి ప్రజలకు ఉపయోగపడే విధంగా 2.9 కోట్ల రూపాయల ఎల్ డబ్ల్యూ ఈ నిధులతో 1.9 కిలోమీటర్ల బీటీ రోడ్డును యుద్ధ ప్రాతిపదికన నెల రోజుల్లో నిర్మించడం జరిగిందని, నిర్మాణ పనులకు ఎటువంటి ఆటంకం కలుగకుండా పటిష్టమైన పోలీసు పహారా నడుమ నిర్మాణ పనులు పూర్తి చేసామని తెలిపారు.

2లో



# ఇంకా ఆగని ఆంధ్ర అక్రమ ఇసుక తోలకాలు

- సీపి ఆదేశాలు భేఖాతర్!
- అంటి ముట్టనట్టుగా వ్యవహరిస్తున్న రెవిన్యూ, పోలీస్, యంత్రాంగం

బోనకల్ సూర్య (మేజర్ న్యూస్) : గత కొంతకాలంగా ఆంధ్ర నుంచి అక్రమ ఇసుకను అక్రమార్కులు దర్జాగా సరిహద్దులు దాటిస్తూ తెలంగాణలోని బోనకల్ మండలంలోని గ్రామాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. మండలంలో ఇసుక రేవులు ఉన్నప్పటికీ ప్రస్తుతం ప్రభుత్వం ఇసుక తోలకాలను నిలిపివేసింది.

2లో



# ఇద్దరి ప్రాణాలు తీసిన ఈత సరదా

**ఖమ్మం మున్నేరులో ఈత కోసం దిగి ఇద్దరు మృతి**

ఖమ్మం, సూర్య బ్యూరో ఏప్రిల్ 17:- సరదా ఈత ఇద్దరి ప్రాణాలను బలి తీసుకుంది. మున్నేరు లో మునిగి ఇద్దరు విద్యార్థులు మృతి చెందిన విషాధ ఘటన ఖమ్మం లో బుధవారం చోటు చేసుకుంది. ఖమ్మం లోని త్రీ టౌన్ ప్రాంతానికి ఇద్దరు విద్యార్థులు బుధవారం ఖమ్మం దానవాయిగూడెం సమీపంలోని మున్నేరులో ఈత కోసం దిగి గల్లంతయ్యారు.

2వ పేజీలో...



# రజతోత్సవ సభకు గులాబీ దండు వేలాదిగా కదం తొక్కాలి : కందాల ఉపేందర్ రెడ్డి

- కదం తొక్కుదాం.. సభను సక్సెస్ చేద్దాం
- తెలంగాణ సాధన కోసం ఏర్పడిన పార్టీ బీఆర్ఎస్
- రాష్ట్రం కోసం నాడు పదవుల త్యాగం
- మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి

వివరాలు 6 లో..

# కీకారణ్యంలో పర్యటించిన జిల్లా పోలీస్ బాస్





మొదటి పేజీ తరువాయి

గతంలో ఈ దారి చాలా అధ్వానంగా ఉండేదని ప్రస్తుతం నిర్మించిన బీటీ రోడ్డు వల్ల ఆదివాసి ప్రజలకు రవాణా మార్గం సుగమమయ్యిందని తెలిపారు. అటవీ గ్రామాలలోని ఆదివాసి ప్రజలను మావోయిస్టులు అభివృద్ధికి దూరం చేయాలని చూస్తున్నారని అన్నారు. ప్రభుత్వం తరపున ఆదివాసీ ప్రజలకు పోలీస్ శాఖ ద్వారా విద్య, వైద్యం, రవాణా వంటి మౌలిక సౌకర్యాలను అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నారని తెలిపారు. మారుమూల గ్రామాలలో ఉన్న ఆదివాసీలు అనారోగ్యం పాలైనప్పుడు ఆసుపత్రికి వెళ్లాలంటే రహదారులు సరిగా లేక నరకయాతన పడుతున్నారని ఈ పరిస్థితిని దూరం చేసేందుకే మండల పరిధిలోని పూసుకుప్ప చెన్నాపురం గ్రామాలలో మొబైల్ ఆసుపత్రులను ప్రారంభించనున్నామని తెలిపారు. ప్రస్తుతం నిర్మాణ పనులు జరుగుతున్నాయని పూర్తికాగానే ప్రారంభిస్తామన్నారు.

### ఎన్కౌంటర్లకు కాదు.....లొంగుబాట్లకే ప్రాధాన్యం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు ఎన్కౌంటర్లకు ప్రాధాన్యం ఇవ్వడం లేదని, మావోయిస్టులను లొంగిపోయి సాధారణ జీవితం గడపాలని కోరుతూ ఆ దిశగా కృషి చేస్తున్నారని తెలిపారు. లొంగిపోయిన మావోయిస్టులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆపరేషన్ చేయూత పేరిట కల్పిస్తున్న పునరావాస పాలసీకి గొప్ప ఆదరణ లభిస్తుందని అన్నారు. ఇప్పటికే మావోయిస్టు పార్టీలో వివిధ క్యాడర్లలో పని చేస్తున్న చాలామంది సభ్యులు, నాయకులు లొంగిపోయి వారి వారి కుటుంబాలతో ప్రశాంత జీవితం గడుపుతున్నారని తెలిపారు. ఆపరేషన్ చేయూత పథకం ద్వారా 2025 సంవత్సరంలో పూజారి కాకేర్, ఎర్ర పల్లి, జెరిపల్లి, రాంపురం తదితర గ్రామాలకు చెందిన 229 మంది మావోయిస్టులు లొంగిపోయారని తెలిపారు. మిగిలిన వారు కూడా లొంగిపోయి అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, చర్ల సిఐ రాజు వర్మ ఎస్ఐ నర్సిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా భూభారతి అమలు



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూముల విషయంలో ఎలాంటి సమస్యలు ఏర్పడిన సంవత్సర కాలంలో పరిష్కరించుకోవడానికి భూభారతి ద్వారా అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. భూ సమస్యలపై గతంలో కోర్టులను ఆశ్రయించే వారు అని నేడు కోర్టులను ఆశ్రయించకుండానే షెడ్యూల్ (ఏ ) ను ఏర్పాటు చేసి భూమి విలువ ఐదు లక్షలు లోపు ఉన్న పక్షంలో ఆర్డీవో స్థాయి, ఐదు లక్షల పై గా ఉన్న పక్షంలో కలెక్టర్ స్థాయి అధికారులు సమస్యను పరిష్కరించడానికి అవకాశం కల్పించాలని తెలిపారు. భూమి విషయంలో దరఖాస్తు చేసుకున్న వ్యక్తి ఆ రోజు నుండి సంవత్సరకాలంలోపు సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు. కలెక్టర్ స్థాయిలో సమస్యను పరిష్కారం కానిపక్షంలో సి సి ఎల్ ఏ కు ఫిర్యాదు చేసుకోవచ్చని సూచించారు. ప్రస్తుతం మండల తాసిల్దార్లు, సబ్ రిజిస్టర్ అధికారులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను కొనసాగిస్తున్నారని, ఇకనుండి చేసే రిజిస్ట్రేషన్ లను అన్ని పరిశీలించిన అనంతరమే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగుస్తుందని తెలిపారు.గతంలో ధరణిలో కొన్ని లోపాలుండడం వల్ల భూ సమస్యలు పరిష్కారం కాలేదని, ఇప్పుడు ప్రభు త్వం రూపొందించిన భూ భారతిలో వాటిని సరి చేసిందన్నారు. భూ భారతిలో రెవెన్యూ రికార్డులను సరిగ్గా మె యింటెన్ చేస్తారని, ప్రతి సంవత్సరం భూముల రికార్డుల ను తీసి ఆ ఫైళ్లను తహసీల్దార్ కార్యాలయంలో భద్రపరు స్తామన్నారు. ఇప్పుడు అమలు చేస్తున్న భూభారతిలో సై తం ఎలాంటి లోపాలున్నా తమ దృష్టికి తీసుకురావాలని కో రారు. భూమికి సంబంధించి ఏదైనా తప్పు జరిగితే సంబంధిత తహసీల్దార్ దృష్టికి తీసుకువెళ్లవచ్చని అక్కడ పరిష్కారం కాకపోతే ఆర్డీవోకు అప్పీలు చేసుకోవచ్చని అ క్కడ కూడా న్యాయం జరక్కపోతే కలెక్టర్‌కు అప్పీలు చేసు కునే అవకాశం భూభారతిలో ఉందని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు భూభారతి పోర్టల్ లో ఉన్న వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులో కొత్తగూడెం ఆర్డీవో మధు, గుండాల తాసిల్దార్ ఇమాన్యుల్ , ఎంపీడీవో సత్యనారాయణ, రైతులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా భూభారతి అమలు

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్





**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)**– రాష్ట్రంలో ప్రజల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపటమే లక్ష్యంగా ప్రభుత్వం భూభారతిని ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. భూభారతి పోర్టల్ అమలులో భాగంగా గురువారం గుండాల రైతు వేదికలో భూభారతి చట్టం –2025 అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూముల విషయంలో ఎలాంటి సమస్యలు ఏర్పడిన సంవత్సర కాలంలో పరిష్కరించుకోవడానికి భూభారతి ద్వారా అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. భూ సమస్యలపై గతంలో కోర్టులను ఆశ్రయించే వారు అని నేడు కోర్టులను ఆశ్రయించకుండానే షెడ్యూల్ (ఏ ) ను ఏర్పాటు చేసి భూమి విలువ ఐదు లక్షలు లోపు ఉన్న పక్షంలో ఆర్డీవో స్థాయి, ఐదు లక్షల పై గా ఉన్న పక్షంలో కలెక్టర్ స్థాయి అధికారులు సమస్యను పరిష్కరించడానికి అవకాశం కల్పించారని తెలిపారు.భూమి విషయంలో దరఖాస్తు చేసుకున్న వ్యక్తి ఆ రోజు నుండి సంవత్సరకాలంలోపు సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు. కలెక్టర్ స్థాయిలో సమస్యను పరిష్కారం కానిపక్షంలో సి సి ఎల్ ఏ కు ఫిర్యాదు చేసుకోవచ్చని సూచించారు. ప్రస్తుతం మండల తాసిల్దార్లు, సబ్ రిజిస్టర్ అధికారులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను కొనసాగిస్తున్నారని, ఇకనుండి చేసే రిజిస్ట్రేషన్ లను అన్ని పరిశీలించిన అనంతరమే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగుస్తుందని తెలిపారు.గతంలో ధరణిలో కొన్ని లోపాలుండడం వల్ల భూ సమస్యలు పరిష్కారం కాలేదని, ఇప్పుడు ప్రభు త్వం రూపొందించిన భూ భారతిలో వాటిని సరి చేసిందన్నారు. భూ భారతిలో రెవెన్యూ రికార్డులను సరిగ్గా మెయింటెన్ చేస్తారని, ప్రతి సంవత్సరం భూముల రికార్డులను తీసి ఆ ఫైళ్లను తహసీల్దార్ కార్యాలయంలో భద్రపరు స్తామన్నారు. ఇప్పుడు అమలు చేస్తున్న భూభారతిలో సైతం ఎలాంటి లోపాలున్నా తమ దృష్టికి తీసుకురావాలని కో రారు. భూమికి సంబంధించి ఏదైనా తప్పు జరిగితే సంబంధిత తహసీల్దార్ దృష్టికి తీసుకువెళ్లవచ్చని అక్కడ పరిష్కారం కాకపోతే ఆర్డీవోకు అప్పీలు చేసుకోవచ్చని అ క్కడ కూడా న్యాయం జరక్కపోతే కలెక్టర్‌కు అప్పీలు చేసు కునే అవకాశం భూభారతిలో ఉందని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు భూభారతి పోర్టల్ లో ఉన్న వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులో కొత్తగూడెం ఆర్డీవో మధు, గుండాల తాసిల్దార్ ఇమాన్యుల్ , ఎంపీడీవో సత్యనారాయణ, రైతులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంకా ఆగని ఆంధ్ర అక్రమ ఇసుక తోలకాలు

మొదటి పేజీ తరువాయి

ఇసుక అక్రమ తోలకాలకు అడ్డుకట్ట వేయాలని జిల్లా పోలీసు కమిషనర్ ఆదేశాలు జారీ చేసినప్పటికీ వాటి ఉల్లంఘన జరుగుతూనే వుంది. ఆంధ్ర నుండి ఇబ్బడి ముబ్బడిగా ఇసుక అక్రమ తోలకాలు జరుగుతున్నప్పటికీ స్థానిక పోలీసులు అంటి ముట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని బలమైన ఆరోపణలు వినబడుతున్నాయి. నెలలుగా ఆంధ్ర నుండి ట్రాక్టర్ల ట్రక్కులు మార్చుకుంటూ అక్రమ ఇసుక తోలకాలు జరుగుతున్నా, నేటి వరకు ఆ ఆక్రమ తోలకాలకు పూర్తిగా అడ్డుకట్ట వేయలేకపోవడంలో రెవిన్యూ, పోలీసుల వైఫల్యం కళ్ళకు కట్టినట్లుగా కనపడుతుందని స్థానికులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఆంధ్రాలోని వత్సవాయి గ్రామం మీదుగా వేముల నర్వ, బోనకల్ మండలంలోని గోవిందాపురం ఏ, ఆళ్ళపాడు గ్రామాల మీదుగా బోనకల్ తదితర గ్రామాలకు అక్రమ ఇసుకను యదేచ్ఛగా తరలిస్తున్నప్పటికీ రెవిన్యూ, పోలీస్ యంత్రాంగం ఈ తోలకాలను అరికట్టడంలో విఫలమయ్యారని ఆరోపణలు బలంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇటీవల అర్ధరాత్రి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ గోవిందాపురం ఏ గ్రామం వద్ద విద్యుత్ స్తంభాన్ని ఢీకొనడంతో స్తంభం విరిగిపోయి విద్యుత్తు అంతరాయం ఏర్పడిన ఘటన విదితమే. నిన్న మొన్నటి వరకు బోనకల్ బిబిసి కెనాల్ మీదుగా రైతు పొలాల వెంబడి ఉన్న రోడ్ల గుండా బోనకల్ చెరువు కట్ట మీదుగా ఈ అక్రమ తోలకాలు సాగించారు. ఆ రోడ్డు ధ్వంసమై ఇసుక ట్రాక్టర్ బోల్తా కొట్టడంతో ప్రస్తుతం ఆ మార్గం గుండా అక్రమార్కులు తోలకాలు నిలిపివేశారు. అయినప్పటికీ అక్రమార్కులు వేరే మార్గాలు చూసుకుంటూ ఎటువంటి భయం లేకుండా అక్రమ ధనార్జనే ధ్యేయంగా ఇసుక అక్రమ తోలకాలు జరుపుతూనే ఉన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి ఆంధ్ర ఇసుక అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ఇద్దరి ప్రాణాలు తీసిన ఈత సరదా

మొదటి పేజీ తరువాయి

వీరిని త్రీ టౌన్ ఏరియాకు చెందిన బెన్సీన్, కిరణ్‌గా గుర్తించారు. క్రికెట్ ఆదుకోవడానికి వెళుతున్నామని ఇంట్లో చెప్పి బయటకు వచ్చారు. వీరిద్దరూ ఇటీవలే పదో తరగతి పరీక్షలు రాసి, ఫలితాలు కోసం ఎదురుచూస్తున్నారు.స్థానికుల సమాచారం మేరకు మధ్యాహ్నా%శీ% ఇద్దరు విద్యార్థుల మృత దేహాలను మున్నేరు నుంచి వెలికి తీసి, సీపీఆర్ చేసినా ప్రయోజనం లేకపోయింది. మృతదేహాలను పోస్టుమార్టం కోసం ఖమ్మం ప్రభుత్వ అస్పత్రికి తరలించారు.త్రీ టౌన్ ప్రాంత పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# రాజీవ్ యువవికాస్ దరఖాస్తులను పరిశీలించిన జడ్పీ సీఈవో



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)**– చంద్రుగొండలోని ఎంపీడీవో కార్యాలయాన్ని భద్రాద్రి కొత్తగూడెం జడ్పీ సీఈఓ నాగలక్ష్మి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా రాజీవ్ యువ వికాస్ పథకానికి సంబంధించి ఎన్ని దరఖాస్తులు వచ్చాయని దానికి సంబంధించిన జాబితా పరిశీలించారు. మండలంలో 14 పంచాయతీల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఎంతమంది ఉన్నారని ఎంపీడీవో బయ్యారపు అశోకుని అడిగి తెలుసుకున్నారు. మండలంలో 3250 మంది లబ్ధిదారులు ఉన్నారని తెలిపారు. బెండలపాడు పంచాయతీలో రెండు విడతలుగా 303 ఇల్లు మంజూరై నిర్మాణ దశలో ఉన్నాయన్నారు.

# భద్రాద్రి జిల్లాలో 12 మండలాల్లో 3,500 ఎకరాలు భూసేకరణ

### ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ జే కార్తీక్





**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)** – సీతారామ ప్రాజెక్టు ప్రధాన కాలువ నుంచి పంట కాలువల నిర్మాణానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 12 మండలాల్లో 3,500 ఎకరాల భూమి సేకరించాల్సి ఉందని ప్రాజెక్టు ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ జె కార్తిక్ అన్నారు. గురువారం చంద్రుగొండ మండలంలోని గానుగుపాడు, పోకలగూడెం, రావికంపాడు, దామరచర్ల, తుంగారం, పంచాయతీల్లో జరిగిన గ్రామసభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ మార్కెట్ ధర కంటే నాలుగు రెట్లు ఇచ్చి భూములు తీసుకుంటారని ఆయన తెలిపారు. చంద్రుగొండ మండలంలోని ఎనిమిది పంచాయతీల నుంచి 547 ఎకరాల 7 కుంటలు భూమిని సేకరించాల్సి ఉంటుందన్నారు. రైతులకు ముందుగా సమాచారం ఇచ్చి రైతుల అభీష్టం మేరకు భూములు తీసుకుంటామన్నారు. రైతులకు ఎలాంటి అభ్యంతరాలు ఉన్న పరిగణలోకి తీసుకుంటామన్నారు. ఆయనతో పాటు ఇరిగేషన్ డీఈ వెంకటేశ్వరరావు, తహశీల్దార్ బి సంధ్యారాణి, ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శిలు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య




ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు సన్న వడ్లకు రూ 500 ల బోనస్

**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు మండలం రేపల్లెవాడ గ్రామపంచాయతీలో గురువారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య గురువారం ప్రారంభించారు. రైతులకు ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీ మేరకు సన్న వడ్లకు రూ 500 లు బోనస్ ఇస్తున్నామని, దొడ్డు వడ్లకు రూ 2,320 ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. రైతులందరూ దళారుల చేతుల్లో మోసపోకుండా ప్రభుత్వ నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అమ్ముకోవాలని, ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధర పొందాలని రైతులకు ఎమ్మెల్యే కోరం సూచించారు. పేదలకు, రైతాంగానికి మేలు చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉన్నట్లు ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. రైతు రుణమాఫీ చేసిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కిందని, దేశంలో ఏ రాష్ట్రంలో చేయనటువంటి రెండు లక్షల రుణమాఫీ తెలంగాణ ప్రభుత్వం చేసిందని గుర్తు చేశారు. గతంలో పనిచేసిన ప్రభుత్వానికి రైతుల పట్ల, పేదల పట్ల చిత్తశుద్ధి లేదని టిఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడు పేదలను గాని రైతాంగాన్ని గాని, పట్టించుకున్న దాఖలాలు లేవని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, మహిళ నాయకులు బానోత్ శారద, పి ఎ సి ఎస్ చైర్మన్ మెట్ల కృష్ణ, తాటి బిక్షం, కిన్నర్ నరసన్న, పోటు రవి, వల్లాల కొమరయ్య, బానోత్ జింకు, బింగి కృష్ణ, సోమ్లా, శ్రీరాములు, ముత్యాలు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సార్.. మా గోడు పట్టించుకోండి




తమను పట్టించుకునే వారే లేరు

ఉండటానికి కూడా సరిగ్గా ఇళ్ళు లేక ఇబ్బందులు పడుతున్న మహిళ

అకాల వర్షాలకు పూర్తిగా దెబ్బతిన్న ఇల్లు

ఇప్పటివరకు ప్రభుత్వ అధికారులు కూడా కన్నెత్తి చూడలేదు..

**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) –** ముఖ్యమంత్రి సార్ తమకు ఉండటానికి కూడా ఇల్లు లేక ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్నానని. మీరే తమను ఆదుకోవాలని ఓ వితంతువు మహిళ ముఖ్యమంత్రిని వేడుకుంటున్న ఘటన అందరిని కలిచివేసింది. వివరాల్లోకి వెళితే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలం దామరచర్ల గ్రామానికి చెందిన అచ్చెన కృష్ణమ్మ అదే గ్రామంలో ఎన్నో ఏళ్లుగా పట్టాలు కట్టుకొని నివాసం ఉంటుంది. తనకు ఇద్దరు కుమారులు ఉన్నారు. తన కుమారులు చిన్న వయసులో ఉన్నప్పుడే తన భర్త చనిపోవడంతో ఆమెకున్న చిన్నపాటి భూమిలో వ్యవసాయ చేసుకుంటూ పిల్లలను పోషించుకుంటూ వస్తుంది. గత పది సంవత్సరాలుగా వ్యవసాయం కూడా సరిగా లేకపోవడంతో పెట్టిన పెట్టుబడులు కూడా రాకపోవడంతో వ్యవసాయం పూర్తిగా దెబ్బతింది అలాగే. ఆమె ఉంటున్న పూరి గుడిసె సైతం పూర్తిగా ధ్వంసమై శిథిలావస్థకు చేరింది. ఇటీవల వచ్చిన అకాలకు గాలి దుమారానికి ఇంటికి ఉన్న పట్టాలు పూర్తిగా చినిగిపోయి రేకులు కూడా పగిలిపోయాయి. అయినా కూడా రేకులు కొనే స్తోమత కూడా లేకపోవడంతో అదే ఇంటిలో తల దాచుకుంటూ ఉంటున్నారు. అకాల గాలి దుమారానికి ఇంట్లో వస్తువులు, ఇల్లు పూర్తిగా ధ్వంసం అయినా కూడా కనీసం అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడలేదని ఆవేదన వ్యక్తం చేసింది. తమ గోడు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక తమరినే వేడుకుంటున్నామని. మా స్థితిని చూసి తమరైన మాపై దయ తలచి మమ్మల్ని ఆదుకోవాలని వేడుకుంటుంది. చేతికొచ్చిన కొడుకులు ఉన్నా వ్యవసాయంలో నష్టాలు రావడంతో పాటు ఎలాంటి ఉపాధి లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని తమ గోడును పట్టించుకుని తమరే మమ్మల్ని ఆదుకోని నాకు ఇందిరమ్మ ఇంటిని కేటాయించి తమ కొడుకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని వేడుకుంటుంది.

# కేటిపిఎస్ 5, 6 దశలలో 81 వ జాతీయ అగ్నిమాపక వారోత్సవాలు




**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)–** పాల్వంచలోని కేటిపిఎస్ 5, 6 దశల చీఫ్ ఇంజనీర్ ఎం ప్రభాకర రావు ఆధ్వర్యంలో ఈనెల 14 నుండి 20 వరకు జరుగుచున్న 81 వ జాతీయ అగ్నిమాపక వారోత్సవాలు జరుగుతున్నాయి. దీనిలో భాగంగా కేటిపిఎస్ 5,6 దశల ఫైర్,సేఫ్టీ డిపార్ట్మెంట్ వారి పర్యవేక్షణలో ఫైర్ డెమోను గురువారంనిర్వహించి కార్మికులకు, ఇంజనీర్లకు అగ్నిప్రమాదాల నివారణ పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి పాల్గొన్న చీఫ్ ఇంజనీర్ ప్రభాకర రావు ప్రసంగిస్తూ రాబోవు వేసవి కాలాన్ని పరిగణలోకి తీసుకొని కార్మికులు, ఇంజనీర్లు ఎంతో అప్రమత్తతో విధులు నిర్వహిస్తూ, రక్షణ పరికరాలు ధరిస్తూ అగ్ని ప్రమాదాలు జరగకుండా చూసి సంస్థ ఆస్తులకు, కార్మికులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా చూడాలని ఆదేశించారు.అలాగే ఎంతో చాకచక్యంగా ఫైర్ డెమో నిర్వహించిన ఫైర్, సేఫ్టీ స్టాఫ్ ను, ఆర్గనైజ్ చేసిన ఫైర్ ఆఫీసర్ వై శ్రీనివాస్, సేఫ్టీ సమయ్య, ఏడిఈ లు నాగయ్య, శేష సాయి, ఏఈ లు మహేశ్వర రావు, నాగరాజు, రజిత, వారి స్టాఫ్ను అలాగే లీడింగ్ ఫైర్ మాన్లు, ఫైర్ మాన్లను, ఫైర్ టెండర్ డ్రైవర్లను పేరు పేరునా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఈ లు జి వి ధర్మారావు, టి సత్యనారాయణ, ఇంచార్జి ఎస్ఈ ఎస్ సునీల్, ఇంచార్జి డివై సిసిఐ సతీష్, ఎస్ పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ చంద్రశేఖర్, ఆర్ఐ డి కిరణ్,వెల్ఫేర్ ఆఫీసర్ భాగం. రాధా కృష్ణ,ఇంజనీర్ల, కార్మిక సంఘాల ప్రతినిధులు అలాగే ఇంజనీర్లు, కార్మికులు, అధికారులు, ఆర్టిసన్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 108లో ప్రసవించిన మహిళ

**అశ్వారావుపేట సూర్య,(మేజర్న్యూస్)–**108లో మహిళ ప్రసవించిన సంఘటన అశ్వారావుపేట మండలంలో బుధవారం అర్ధరాత్రి జరిగింది.మండలపరిధిలోని దురదపాడు గ్రామానికి చెందిన కుర్సం కనకదుర్గ అనే గర్భిణీకి పురిటినొప్పులు రావడంతో 108కు సమాచారం అందించారు. దీంతో అర్ధరాత్రి 1గంట సమయంలో 108లో అశ్వారావుపేట ఏరియా ఆసుపత్రికి తీసుకువస్తుండగా మార్గమధ్యలో ఆమెకు పురిటినొప్పులు ఎక్కువ కావడంతో సున్నంబట్టి ప్రాంతంలో ఆమె 108 సిబ్బంది సహకారంతో ప్రసవించింది. తల్లిబిడ్డ క్షేమంగా ఉండగా పైలెట్ కారం హరీష్, కృష్ణ, ఇఎంటి దీప్తి, ఆశా కార్యకర్త శుభా తదితరులు తెలిపారు.



# ఇల్లందులో కొనసాగుతున్న పోషణ పక్షం కార్యక్రమాలు



**ఇల్లందు సూర్య (మేజర్న్యూస్)–** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఐసిడిఎస్ పోషణ పక్షం కార్యక్రమాలు ఈనెల 8 నుండి 22 వరకు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా స్థానిక 13వ వార్డు ఆర్ అండ్ ఆర్ కాలనీ కమిటీ హాల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ అరుణకుమారి, సూపర్వైజర్ రోహిణి, అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

# దోబీ ఘాట్ కబ్జాను నిలువరించాలి

కమిషనర్‌కు వినతి పత్రం అందజేసిన రజక సంఘం నాయకులు



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు పట్టణంలోని 18 వ వార్డులో గల ధోబీ గాటు ముందు స్థలాన్ని కబ్జా చేస్తున్న ప్రయత్నాలను నిలువరించాలని ఇల్లందు మునిసిపల్ కమిషనర్కు గురువారం రజక సంఘ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కంచర్ల శ్రీనివాస్ ఇల్లందు రజక సంఘం అధ్యక్షులు దుంపటి కృష్ణలు మాట్లాడుతూ రజక సంఘం అభ్యర్థన మేరకు దోభి ఘాటు సంబంధించి స్థలాన్ని కేటాయించారని కేటాయించిన స్థలాన్ని దాని ముందున్న రోడ్డును కబ్జా చేసి పునాది తీస్తున్నారని ఇట్టి స్థలాన్ని కబ్జాదారుల నుండి కాపాడాలని వారు మునిసిపల్ కమిషనర్ను కోరారు. కౌన్సిల్ అధికారులు వెంటనే స్పందించి స్థలాన్ని పరిశీలించి న్యాయం చేయవలసిందిగా వారు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు సంఘం అధ్యక్షులు దుంపటి కృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు కంచర్ల శ్రీనివాస్ తో పాటు కార్యదర్శి కాసర్ల శ్రీనివాస్, సంఘ పెద్దలు గోపి, మల్లయ్య, ఎం.రాజు,రాంచందర్, ఎర్ర రమేష్,మిట్టపెల్లి శ్రీనివాస్, ముత్యాల రాజేష్, బసవరాజు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బతో మృతి చెందితే రూ 4 లక్షల పరిహారం

ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఎండీ యాకూబ్ పాషా



**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)–** వడదెబ్బతో మృతి చెందిన వారి కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ 4 లక్షల నష్ట పరిహారం చెల్లించే విధంగా ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో ఆపద్బాంధు పేరుతో రూ.50 వేలు చెల్లించేవారని, నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని పట్టణ, స్థానిక సంస్థల ప్రజలు ముఖ్యంగా భవన నిర్మాణ కార్మికులు, రోజువారి కూలీలు వడదెబ్బతో మృతి చెందుతున్న బాధితుల పట్ల సహృదయంతో స్పందించి అట్టి కుటుంబాలను ఆదుకోవాలనే దృఢ సంకల్పంతో పరిహారాన్ని పెంచటం శుభపరిణామమని, అధికారులు ఇట్టి విషయమై మున్సిపాలిటీ, ఎంపిడిఓ, తహశీల్దారు కార్యాలయంలో ఈ పథకం పట్ల అవగాహన కల్పించేలా తగు చర్యలు తీసుకోవాలని యాకూబ్ పాషా కోరారు.

# తెలంగాణ లా సెక్రటరీని కలిసిన లక్కినేని..



**కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్) –** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ తెలంగాణ లా సెక్రటరీ ఆర్. తిరుపతి ని తెలంగాణ సెక్రటేరియట్ లో గురువారం కలిశారు. 2019వ సంవత్సరం నుండి న్యాయవాదులుగా నమోదైన వారికి హెల్త్ కార్డులు జారీ చేయాలని, ప్రస్తుతం అమలులో ఉన్న హెల్త్ కార్డులలో వైద్య ఖర్చుల పరిధిని రూ.2 లక్షల నుండి రూ.5 లక్షల వరకు పెంచాలని కోరారు. దాంతో పాటు అదనంగా యాక్సిడెంటల్ పాలసీ కింద రూ.10 లక్షల ప్రమాద బీమా ప్రయోజనం కలిగే పాలసీని కూడా ప్రవేశపెట్టాలని కోరారు. లక్కినేని సత్యనారాయణ సమర్పించిన వినతిపత్రం పై లా సెక్రటరీ తిరుపతి సానుకూలంగా స్పందించారు. సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# పోషకాహారంపై అవగాహన ర్యాలీ




**అశ్వారావుపేట సూర్య, మేజర్‌న్యూస్)–** పోషణపక్షం కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని ఆసుపాక సెక్టార్ పరిధిలోని వినాయకపురం గ్రామంలో పోషకాహారంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు చేతుల శుభ్రంపై అవగాహన కల్పించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే ఆహార పదార్థాల ప్రదర్శన నిర్వహించారు. సూపర్‌వైజర్ పద్మావతి మాట్లాడుతూ పోషకాహారం ప్రాముఖ్యత గురించి వివరించారు. మనకు అందుబాటులో ఉండే, తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే పోషకాల గురించి తెలిపారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోషణఅభియాన్ కోఆర్డినేటర్ శ్రీకాంత్, అంగన్‌వాడీ టీచర్‌లు ప్రవీణ, సత్యవతి, శకుంతల, కృష్ణవేణి, సునీత, రుక్మిణి, వెంకట రమణ, తల్లులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# తాత్కాలిక నవోదయ పాఠశాల పనులు పరిశీలన



**కరకగూడెం,సూర్య( మేజర్ న్యూస్) –** మండలపరిధిలోని జెడ్‌పి హెచ్‌ఎస్ కరకగూడెం, జెడ్‌పిహెచ్‌ఎస్ బట్టుపల్లి పాఠశాలలు, మండల విద్యా వనరుల కేంద్రంని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర చారి, ఏఎంఓ నాగరాజుశేఖర్ గురువారం సందర్శించారు. పాఠశాలలో జరుగుతున్న నవోదయ పాఠశాల తాత్కాలిక మరమ్మతుల పనులు, పాఠశాలల పలు రికార్డ్స్, సమ్మేటివ్ పరీక్షలు పరిశీలించి తగు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈ ఓ అండ్ హెచ్ ఎం జి మంజుల, బట్టుపల్లి హెచ్ ఎం టి మోహన్ బాబు, పాఠశాల సిబ్బంది,సిఆర్పి, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ బలోపేతంకు కృషి చేయాలి

## సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయోధ్య



**మణుగూరు సూర్య మేజర్ న్యూస్) –** మణుగూరు సిపిఐ కార్యాలయంలో మండల సిపిఐ కార్యవర్గ సమావేశం కామిశెట్టి రామారావు అధ్యక్షత న గురువారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయోధ్య హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సిపిఐ పార్టీ రానున్న ఎన్నికల్లో తన సత్తా ఏంటో చూపించాలని, గ్రామ గ్రామాన సిపిఐ పార్టీ శాఖ నిర్మాణ మహాసభ ఏర్పాటు చేసి పార్టీ బలోపేతం కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. పినపాక నియోజకవర్గంలో ఎమ్మెల్యే ,ఎంపీలుగా గెలిచి నియోజకవర్గ అభివృద్ధికి, సిపిఐ ఎనలేని కృషి చేసిందన్నారు. మణుగూరు మండలంలో సిపిఐ పార్టీ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసిందని, వారు గుర్తు చేశారు. వచ్చే నెలలోసిపిఐ మండల, జిల్లా మహాసభలు జరగనున్నాయని దీనికోసం ముందస్తుగా గ్రామాలలో సమావేశాలు ఏర్పాటు చేయాలని వారు పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో సిపిఐశాఖల, ప్రజా సంఘాల నిర్మాణం మహాసభలు ఏర్పాటు చేయాలని, ప్రజాసంఘాల నిర్మాణంతోటే పార్టీ బలోపేతం అవుతుందని దీనికోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి ప్రజా సమస్యలను తెలుసుకోవాలని వాటి పరిష్కారం కోసం అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేయాలని వారు అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పోటీకి సిద్ధం కావాలని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ పార్టీ పినపాక నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డిపుల్లారెడ్డి, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, మణుగూరు మండల కార్యదర్శి జంగం మోహన్ రావు, పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, జిల్లా సమితి సభ్యులు ఎస్కే సర్వర్, సొందే కుటుంబరావు, కార్యవర్గ సభ్యులు గోపిశెట్టి శివాయ,తోట రమేష్, కొత్తపల్లి సీతారాములు,జక్కుల రాజబాబు,బాడిస సతీష్,కణితి సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ పాయం లక్ష్మయ్య పులిగల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్ వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి – ఎమ్మెల్యే కోరం





**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్):** అంగన్ వాడి కేంద్రాల టేకులపల్లి మండల లెవెల్ పోషణ పక్వాడ కార్యక్రమాన్ని గురువారం ప్రగళ్లపాడు రైతు వేదికలో నిర్వహించారు. ఐసిడిఎస్ సిడిపిఓ కేఎం తార ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొని మాట్లాడారు. అంగన్వాడీ కేద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, అర్హులందరికీ పౌష్టికాహారం సక్రమంగా అందేలా చూడాలన్నారు.ఈ పోషణ పక్వాడ భాగంగా సీమంతాలు, అక్షర్యాస కార్యక్రమాలు, చిరుధాన్యాలతో వంటల ప్రదర్శన, నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అధికారిని స్వర్ణలత లెనినా, టేకులపల్లి ఎంపీడీవో రవీందర్ రావు,ఎంపీ ఓ గణేష్ గాంధీ, ఎస్సై రాజేందర్, మండల కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, సూపర్వైజర్లు అనురాధ, నిర్మల, యశోద, లక్ష్మి, ఖలీదా, టేకులపల్లి మండల అంగన్వాడీ టీచర్స్ హాజరైయ్యారు.

# సింగరేణి విద్యాసంస్థల్లో విద్యార్థులను చేర్పించండి








## వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయండి

## ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి గుండా శ్రీనివాస్

**ఇల్లందు సూర్య ( మేజర్ న్యూస్)–** గత 50 వసంతాల సుదీర్ఘ అనుభవంతో విద్యా రంగానికే తల మాణికంగా నిర్వహిస్తున్న సింగరేణి కాలరీస్ విద్యాసంస్థల్లో విద్యార్థులను చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రెటరీ గుండా శ్రీనివాస్ అన్నారు. ఇల్లందులో నిర్వహిస్తున్న పాలీసెట్ కోచింగ్ సెంటర్ పరిశీలనతో పాటు సింగరేణి పాఠశాలలో విద్యార్థులను చెప్పించే విషయమై స్థానిక సింగరేణి హై స్కూల్ లో జరిగిన తల్లిదండ్రుల అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. సింగరేణి కంపెనీ ఆధ్వర్యంలో పాఠశాలలు, మహిళా జూనియర్ కళాశాల తో పాటుడిగ్రీ,పీజీ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాలల నిర్వహింపబడుతున్నాయని అన్నారు. పాఠశాలలో విద్యార్థులు చదువులోనే కాక ఆటపాటలందు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనే విధంగా సింగరేణి విద్యాసంస్థలు ప్రతిక్షణం పర్యవేక్షణలో అర్హత అనుభవం గల ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యను అందిస్తున్నాయని శ్రీనివాస్ అన్నారు. పాఠశాలల్లో చేరే విద్యార్థులకు అతి తక్కువ ఫీజు, ఎటువంటి డొనేషన్ లేకుండా సంస్థ కల్పిస్తున్నదని, అర్హత, అనుభవం కలిగి వృత్తిపట్ల అంకితభావం కలిగిన ఉపాధ్యాయుల పర్యవేక్షణలో ఉత్తమ బోధన అందిస్తున్నామని అన్నారు. ప్రైమరీ దశలోనే వారికి కంప్యూటర్ విద్య, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ లో ప్రత్యేక శిక్షణ, వ్యక్తిగత వికాసానికి తోడ్పడే విధంగా నిపుణులచే ప్రత్యేక బోధనలు,సెమినార్లు, జనరల్ నాలెడ్జ్ టెస్టులు నిర్వహిస్తున్నామని అన్నారు. అదేవిధంగా విద్యార్థులకు బస్సు సౌకర్యంతో పాటు తాగడానికి మినరల్ వాటర్, యోగా, మరియు ధ్యాన తరగతులు, ఆసక్తి గల విద్యార్థులకు సంగీతం, నృత్యకలలో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. కొత్తగూడెంలో నిర్వహిస్తున్న సింగరేణి మహిళా జూనియర్ కళాశాలలో ఎంపీసీ,బైపీసీ, సిఇసి, హెచ్ఈసి ,తెలుగు ఇంగ్లీష్ మీడియం లు మరియు ఎం ఈ సి ఇంగ్లీష్ మీడియం తో పాటు జేఈఈ,ఎన్ ఈఈటి, సిఎల్ఏటి, సిపిటి ఇంటిగ్రేటెడ్ కోచింగ్ లు ఇస్తున్నామని అన్నారు. విద్యార్థిని లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడం కోసం విశాలమైన అన్ని వసతులతో పాటు ఆహ్లాదకరమైన పరిశుభ్రమైన హరిత వాతావరణం, నైట్ స్టడీ హాస్టల్ వసతి కల్పిస్తున్నామని అన్నారు. ఈ కళాశాలలో చేరే విద్యార్థులకు అతి తక్కువ ఫీజుతో ఎటువంటి డొనేషన్ లేకుండా ప్రవేశం కల్పిస్తున్నామని అదేవిధంగా ఆసక్తి చూపే విద్యార్థులకు సంగీతం, నృత్యకలలు, క్యారమ్స్ లో శిక్షణ ఇస్తున్నామని,విజ్ఞాన చారిత్రాత్మక ప్రదేశాల పర్యటనలు కూడా కంపెనీ ఆధ్వర్యంలో చూపించడం జరుగుతుందని అన్నారు. ఇందులోనే మహిళా డిగ్రీ కళాశాల, పీజీ కళాశాల కూడా ఏర్పాటు చేయడం జరిగిందని, తల్లిదండ్రులు తమ పిల్లల బంగారు భవిష్యత్తుకు పూల బాటలు వేయడం కోసం కళాశాలలో చేర్పించాలని అన్నారు. ఈ కళాశాలలో ఎయిడెడ్ కోర్సులు బీకాం (జనరల్), బి జెడ్ సి (ఇంగ్లీష్ మీడియం),సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులు ఎంపీసీ,ఎం పీసీ ఎస్, ఎంఎస్ సిఎస్, ఎంఇసిఎస్, ఎంసిసిఎస్, బిటిబిసి, బిటిజెడ్‌సి, బిటిబిజెడ్, బీకాం,(సిఎ), బిఏ (తెలుగు మీడియం)ఇంగ్లీష్ మీడియం) లు నిర్వహింపబడుతున్నాయని అన్నారు. అదేవిధంగా ఎస్సీ ఎస్టీ బీసీ ఓబీసీ ఈబీసీ విద్యార్థులకు స్కాలర్షిప్ సౌకర్యం కూడా ఉందని ,అత్యాధునిక సాంకేతికతతో కూడిన ప్రయోగశాలలను కూడా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా వివిధ పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థినులకు విశాలమైన లైబ్రరీ సదుపాయాన్ని హాస్టల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు.

## విద్యార్థుల జీవితాలలో వెలుగునుంపే పాలిటెక్నిక్ కళాశాల

సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ ( నర్సపూర్) లో నిర్వహిస్తున్న సింగరేణి కాలరీస్ పాలిటెక్నిక్ కళాశాలలో ఉద్యోగులు తమ పిల్లలను చేర్పించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దాలని ప్రిన్సిపల్ శ్రీనివాసరావు అన్నారు. ఈ పాలిటెక్నిక్ కళాశాలసాంకేతిక విద్యలో విద్యారంగానికే తలమానికంగా ఉన్నదని,పాలిటెక్నిక్ డిప్లమా ఇన్ సివిల్ ఇంజనీరింగ్, డిప్లమా ఇన్ కంప్యూటర్స్ సైన్స్,ఇంజనీరింగ్, డిప్లమా ఇన్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, డిప్లమా ఇన్ మెకానికల్ ఇంజనీరింగ్ డిప్లమా ఇన్ మైనింగ్ ఇంజనీరింగ్,కోర్సులు నిర్వహిస్తున్నామని ,సింగరేణి ఉద్యోగుల పిల్లలకు 50 శాతం సీట్లు ఇందులో కేటాయించబడ్డాయని అన్నారు.ఈ కళాశాలలో పాలిటెక్నిక్ డిప్లమా పూర్తి చేసినచో లాటేరియల్ ఎంట్రీ పద్ధతి ద్వారా తక్కువ పోటీగల ఈసీఈటి ప్రవేశ పరీక్షతో ఉత్తమ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ చేసే అవకాశం ఉన్నదని, ఇంటర్మీడియట్ ద్వారా మంచి కళాశాలలో బీటెక్ సీటు దొరకడం కన్నా పాలిటెక్నిక్ ద్వారా సీటు పొందడం చాలా సులభమని శ్రీనివాస్ అన్నారు. డిప్లమా, బీటెక్ పూర్తి అయిన తర్వాత ఉద్యోగ అవకాశాలు కూడా ఎక్కువగానే ఉంటాయని, పరిశుభ్రమైన వాతావరణంలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించబడతాయని నైట్ స్టడీ అమ్మాయిలకు , అబ్బాయిలకు సురక్షితమైన విశాలమైన విడివిడిగా హాస్టల్ సౌకర్యాలు కల్పించబడతాయని అన్నారు. అతి తక్కువ ఫీజులు ఎటువంటి డొనేషన్ లేకుండా అనుభవజ్ఞులైన అధ్యాపకులచే బోధించడం జరుగుతుందని, కళాశాలలో ఎన్ పి టి ఈ ఎల్ చాప్టర్ ద్వారా ఐఐటి, ఐఐఎస్సి, ఐఐఎం కోర్సుల్లో శిక్షణ అవకాశము కూడా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఉమెన్స్ జూనియర్ ప్రిన్సిపల్ ఈ. సంధ్యారాణి, కంప్యూటర్ సైన్స్ హెచ్ ఓ డి డాక్టర్ ఏ దేవకి, కెమిస్ట్రీ లెక్చరర్ కె .శ్రీలత, బోటనీ లెక్చరర్ కె రాజ్యలక్ష్మి, మ్యాథ్స్ లెక్చరర్ పి జారాసిని, బొటని లెక్చరర్ భాగ్యమ్మ, ఇంగ్లీష్ లెక్చరర్ డి రాజ్యలక్ష్మి, ఇల్లందు సింగరేణి హై స్కూల్ హెడ్మాస్టర్ బి శ్రీనివాసరావు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# యస్.బి.ఐ.టి. లో ఘనంగా "ఆరోహన్" టెక్నికల్ ఫెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ









**ఖమ్మం (సూర్య బ్యూరో):**




ఈ నెల 25వ తేదీన స్థానిక యస్.బి.ఐ.టి. కళాశాలలో నిర్వహించనున్న టెక్నికల్ ఫెస్ట్ ఆరోహన్-2025 కు సంబంధించిన పోస్టర్ మరియు థీమ్ సాంగ్ను గురువారం కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన స్వాగత కార్యక్రమంలో ప్రసంగిస్తూ విద్యార్థులకు విద్యతో పాటు వినోదం కూడా అందించాలనే ఉద్దేశ్యంతో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తునట్లు తెలిపారు. వీటి ద్వారా విద్యార్థులలో అంతర్గతంగా దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీయవచ్చని పేర్కొన్నారు.'కల్చరల్' తో పాటుగా టెక్నికల్ ఈవెంట్లు ఏర్పాటు చేసామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి తెలిపారు. డ్యాన్స్, సాంగ్స్, స్కిట్స్, ఫ్లాష్ మాబ్లతో పాటు ట్రేజర్ హంట్, పోస్టర్ ప్రజెంటేషన్, టెక్నికల్ క్విజ్, మీమ్ కంటెస్ట్ మరియు షార్ట్ ఫిల్మ్ లలో పోటీలను నిర్వహించినట్లు ఈ సందర్భంగా తెలియజేశారు.కళాశాలలో నిర్వహించబోతున్న ఫెస్ట్కు ఆరోహన్ అనే టైటిల్ను ఎంపిక చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్ తెలిపారు. పేరుకు తగ్గట్లుగా విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాల ద్వారా మరింత ఉన్నత స్థాయికి ఎదగగలుగుతారని అభిప్రాయపడ్డారు. ఫెస్ట్ స్వాగత కార్యక్రమం గురువారం కళాశాలలో నిర్వహించగా విద్యార్థులు, అధ్యాపకుల కోలహాలం మధ్య నృత్యాలతో ఆహ్వారం పలికారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, డా. జె. రవీంద్రబాబు, డా. యన్. శ్రీనివాసరావు, హెచ్.ఒ.డిలు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభకు గులాబీ దండు వేలాదిగా కదం తొక్కాలి

- కందాల ఉపేందర్ రెడ్డి
- కదం తొక్కుదాం.. సభను సక్సెస్ చేద్దాం
- తెలంగాణ సాధన కోసం ఏర్పడిన పార్టీ బీఆర్ఎస్
- రాష్ట్రం కోసం నాడు పదవుల త్యాగం
- మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

బీఆర్ఎస్ రజతోత్సవాల సందర్భంగా ఏప్రిల్ 27న వరంగల్ లో జరిగే బహిరంగ సభకు పాలేరు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున కదం తొక్కాలని.. గులాబీ సైన్యం కవాతుతో వరంగల్ దద్దరిల్లాలని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు. రజతోత్సవ సభకు సన్నాహకంగా గురువారం సాయంత్రం తిరుమలాయపాలెం లో పాలేరు నియోజకవర్గ బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు గాలికి వదిలి, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ పాలన కేవలం ఏడాది లోనే ప్రజల్లో భ్రమలు తొలగిపోయాయని, బీఆర్ఎస్ ను దూరం చేసుకుని తాము ఏం కోల్పోయామో ప్రజలంతా గ్రహించారని అన్నారు. రేవంత్ సర్కార్ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో అత్యుత్సాహం ప్రదర్శించి, అడవులను ధ్వంసం చేసి సుప్రీంకోర్టు చీవాట్లు తినాల్సి వచ్చిందన్నారు. నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలపై పోలీసులు అత్యుత్సాహం చూపి.. కేసులు పెట్టి నిర్భంధాలకు గురిచేయడాన్ని మానుకోవాలని హితవు పలికారు. వరంగల్ సభ తర్వాత బీఆర్ఎస్ పార్టీ సంస్థాగత నిర్మాణం పై ప్రత్యేక దృష్టి సారించబోతోందని, సభ్యత్వ నమోదు, గ్రామస్థాయి కమిటీల నియామకం జరపబోతోందని అన్నారు. రజతోత్సవ సభను సక్సెస్ చేయడంలో పాలేరు నియోజకవర్గ పార్టీ శ్రేణులు ప్రముఖ పాత్ర పోషించాలని అన్నారు.పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్నన్ని రోజులు రాజకీయాలకు అతీతంగా, ఎవరు వచ్చినా పనులు చేశామని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పాలనకు.. ప్రస్తుత కాంగ్రెస్ పాలనకు మధ్య తేడా ఏంటో ప్రజలందరికీ అర్థం అయ్యేలా చెప్పాలని కార్యకర్తలకు సూచించారు.ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితేనే ఈ ప్రాంతానికి న్యాయం జరుగుతుందనే లక్ష్యంతో తన పదవికి రాజీనామా చేసిన కేసీఆర్ 2001 ఏప్రిల్ 27న టీఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేశారన్నారు. పార్టీ 25వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా నిర్వహిస్తున్న మహాసభను కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ సభకు వచ్చేందుకు ప్రజలు ఉత్సాహంగా ఉన్నారన్నారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందన్నారు. అలవికాని హామీలిచ్చి గద్దెనెక్కిన సీఎం రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ తీరుపై ప్రజలు అసహనంగా ఉన్నారన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలోని పథకాలనే కాంగ్రెస్ సర్కారు అమలు చేస్తున్నదని, అనుభవం లేని, అసమర్థ, చేతగాని పాలనతో ప్రజలు అవస్థ పడుతున్నారన్నారు. రైతులకు నీళ్లివ్వకుండా చెక్‌డ్యాంలు ధ్వంసం చేసిన ఘనత ప్రస్తుత ఎమ్మెల్యేకు దక్కుతుందన్నారు. గ్రామాలకు వెళితే ప్రజలు తమ బాధలు చెప్పుకుంటూ కన్నీరు పెట్టుకుంటున్నారన్నారు. కేసీఆర్ పాలనలోనే తాము బాగున్నామని, అభివృద్ధి కూడా జరిగిందని గుర్తుచేసుకుంటున్నారన్నారు. ప్రస్తుతం ఏ ఎన్నిక వచ్చినా గెలిచేది బీఆర్ఎస్ అభ్యర్థులేనని అలాగే . రజతోత్సవ సభ విజయవంతం కోసం పార్టీ శ్రేణులకు దిశా నిర్ధేశం చేశారు. సభలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధు సూధన్, మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మాజీ జెడ్పీ ఛైర్మన్ లింగాల కమల్ రాజ్, వైస్ ఛైర్మన్ మరికంటి ధనలక్ష్మి, అడ్వకేట్ బిచ్చాల తిరుమలరావు మండల పార్టీ అధ్యక్షులు బాషబోయిన వీరన్న, బెల్లం వేణు, ఉన్నం బ్రహ్మయ్య, వేముల వీరయ్య, మాజీ ఎంపీపీలు బెల్లం ఉమా, ఆలు దాసు ఆంజనేయులు మాజీ జెడ్పీటీసీ వరప్రసాద్ కొండ బాల వెంకటేశ్వర్లు కోప్పుల మధుసూదన్ రెడ్డి తాత రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ డ్రైవింగ్‌లపై స్పెషల్ డ్రైవ్...
## 15 కేసులు నమోదు

**-: ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



మైనర్ డ్రైవర్లపై ప్రత్యేక దృష్టి పెట్టిన ట్రాఫిక్ పోలీసులు ఏడు రోజుల్లో 15 కేసులు నమోదు చేసినట్లు ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదే శాల మేరకు స్కూల్ విద్యార్థుల వేసవి సెల వులు దృష్టిలో పెట్టుకొని ప్రతిరోజు వాహనాల తనిఖీలు చేపడుతున్నామని తెలిపారు. ఇటీవల కాలంలో మైనర్లు డ్రైవింగ్ చేస్తూ పట్టుబడటంతో పాటు రోడ్డు ప్రమాదాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించిన పోలీసులు తనిఖీలు మరింత ముమ్మరం చేశామని తెలిపారు. మైనర్లు బైకులు,ర్యాష్ డ్రైవింగ్ అదేవిధంగా కార్లు నడుపుతూ పట్టుబడ్డుతున్నారని తెలిపారు. పాఠశాలలకు సెలవుల సమయంలో తల్లిదండ్రులు వారి పిల్లల కదలికలపై దృష్టి పెట్టాలని, వాహనాలు ఇవ్వకుండా కట్టడి చేయాలని విజ్ఞప్తి చేశారు. డ్రైవింగ్ చేస్తున్న మైనర్ల పై ప్రమాదాలు చేసి కేసులు నమోదు అయితే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. కొందరు యువకులు ద్విచక్ర వాహనాలకు సంబంధిత సంస్థ ఇచ్చిన సైలెన్సర్లను మార్పుచేసి అధిక శబ్దం వచ్చే వాటినిఅమర్చుతూ..పాదచారులను భయభ్రంతులు కలిగేలా రోడ్లపై అకస్మాత్తుగా వింత శబ్దాలు చేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు .నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలకు తీసుకుంటున్నారని తెలిపారు. అదేవిధంగా లైసెన్సు, నంబర్ ప్లేట్ నంబర్ సక్రమంగా లేని, నంబర్ ట్యాంపారింగ్ కలిగిన, నంబర్ తుడిపివేసిన వాహనాలను గుర్తించేందుకు తనిఖీలు చేస్తున్నామని పట్టుబడిన వాహనాలపై అయా పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు.

## మహిళ మెడలో నాన్తాడు అపహరణ

**- వెంబడించి మరీ చైన్ స్నాచింగ్**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**



పెనుబల్లి మండలంలో చైన్ స్నాచర్ కలకలం రేగింది. పెన ుబల్లి మండలం కొత్త లంకపల్లి వద్ద ఒక మహిళ మేడలోని బంగారు నాన్ తాడు ని గుర్తు తెలియని దుండగులు గుంజు కెళ్లా రని విఎం బంజర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. బాధితులు తెలిపిన వివరాలు ప్రకారం పెనుబల్లి మండలం కొత్త కారాయి గూడెం గ్రామానికి చెందిన పొట్రూ సత్యంబాబు, రాణి దంపతులు సత్తుపల్లిలోని శుభకార్యానికి హాజరై బైక్ పై తిరిగి వస్తుండగా కొత్తలంక పల్లి రైల్వే బ్రిడ్జి సమీపంలో వెనక నుంచి ఇద్దరు వ్యక్తులు బైక్ పై వచ్చి అడ్డగించి అకస్మాత్తుగా భాధితరాలి మేడలోని నాలుగున్నర కాసుల బంగారం నాన్తాడుని లాక్కొని లంకపల్లి వైపు పరరైనట్లు తెలిపారు. సత్తుపల్లి నుండి వెంబడించి వచ్చినట్లుగా అనుమానం వ్యక్తం చేశారు. బాధితుల ఫిర్యాదుతో విఎం బంజర ఎస్ ఐ కే. వెంకటేష్ విచారణ చేపట్టారు.

## ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**-మండల వైద్యాధికారిణీ డాక్టర్ శిరీష**

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని మండల వైద్య అధికారిణీ డాక్టర్ శిరీష విజ్ఞప్తి చేశారు. గురు వారం కామేపల్లి వైద్యశాలలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రజలు, రోగుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేస్తున్నామని తెలిపారు. వైద్యశాలకు వచ్చేవారు తప్పకుండ వారి వెంట ఆధార్ కార్డు,ఫోన్ నెంబర్ తీసుకొని రావాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని మండల ప్రజలు, రోగులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ సుధారాణి, ఎల్ టి ఉమామహేశ్వరరావు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## యాక్సిడెంట్‌లో చికిత్స పొందుతున్న బాధితుడికి ఆర్థిక సాయం

**వైరాసూర్యమేజర్ న్యూస్:–**




వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో లయన్ కుతుంబాక ఇంద్రాణి శాంతినగర్ లో జరిగిన యాక్సిడెంట్ లో చికిత్స పొందుతున్న వేద పాఠశాల దగ్గర నివసిస్తున్న కలక శీను యువకుడికి రూ 5000 లను వైద్య ఖర్చు ల నిమిత్తం సహాయం దించారు ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్ రావ్ సెక్రటరీ అబ్బూరి రమేష్ కోశాధికారి మరికంటి రాంగోపాల్ మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు సీత లయన్స్ సభ్యురాలు కన్యధారి అనుమాయమ్మ తదితరులు పాల్గొన్నారు

## ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం

### –మండల కాంగ్రెస్ నాయకులు సూర్యదేవర సుధాకర్

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**



ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రజా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని మండల కాంగ్రెస్ నాయకులు సూర్యదేవర సుధాకర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సిఫారసు మేరకు మంజూరైన రూ. 60,000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బాధితుడు గరిమిడి వెంకటేశ్వరరావు కు కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో అందించారు ఈ సందర్భంగా సూర్యదేవర సుధాకర్ మాట్లాడుతూ అనారోగ్య కారణాలతో ఆసుపత్రులలో చికిత్స పొందిన వారికి ప్రజాప్ర భుత్వం బాధ్యతగా ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. ప్రభుత్వం అందించే సాయాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బత్తినేని తిరుపతయ్య, నాయకులు కరివేద సుధాకర్, బండి పవన్ కోట యువరాజు కరివేద శ్రీనివాసరావు కరివేద శ్రీహరి కోట కిషోర్ కోట శ్రీను బండి నరసింహారావు, కోటా శరాబంది, కుంటముక్కల ప్రభాకర్, పొట్లకాయల నరసింహారావు, అంచె భాస్కరరావు, పడిదం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమంపై వ్యవసాయ అధికారులకు శిక్షణ

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**



ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమం ద్వారా ప్రతి రైతుకు 11 అంకెల విశిష్ట సంఖ్యను కేటాయించనున్నట్లు మధిర వ్యవసాయ సహాయ సంచాలకులు స్వర్ణ విజయ్ చంద్ర అన్నారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదిక నందు ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమంపై సబ్ డివిజన్ పరిధిలోని వ్యవసాయ అధికారులకు, వ్యవసాయ విస్తరణ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమం లో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాలన్నీ రైతులకు సులువుగా అందుబాటులో ఉండటానికి, భూముల వివరాలను అనుసంధానించేందుకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. రైతులందరూ మొబైల్ యాప్ ద్వారా కానీ, వెబ్ పోర్టల్ ద్వారా కానీ, వ్యవసాయ విస్తరణ అధికారులు వారి క్లస్టర్ పరిధిలో గల అన్ని గ్రామాల్లో క్యాంపులు చేపట్టడం జరుగుతుందన్నారు. తాత్కాలికంగా ఈనెల 22వ తేదీ నుండి ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా చేపట్టి నెలరోజుల్లో అందరి రైతులను అగ్రి స్టాక్ యాప్ ద్వారా నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంకేతిక వ్యవసాయ అధికారి పవన్ కుమార్, మండల వ్యవసాయ అధికారులు వినయ్ కుమార్, మానస, సాయి దీక్షిత్, వేణు యాదవ్, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

# సైబర్ నేరస్తుల అరెస్ట్

**సూర్య ప్రతినిధి ఖమ్మం**



ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీస్ వారిచే ఇద్దరు సైబర్ నేరస్తులను గురువారం అరెస్ట్ చేశారు పసులాది మల్లేష్ గౌడ్(32), వృత్తి: వాటర్ ప్లాంట్ యజమాని, కొజ్జగూడెం, శంకరపల్లె మండలం,రంగారెడ్డి జిల్లా, గద్దె రాజు(39) వృత్తి: రియల్ ఎస్టేట్ హనుమాన్ నగర్, శంకరపల్లె గ్రామం, మండలం, రంగారెడ్డి జిల్లా,ముద్దాయిలయిన 1) పసులాది మల్లేష్ గౌడ్, 2) గద్దె రాజు ఇంకా కొంతమంది మంది ముద్దాయిలతో కలిసి బాదితుని అక్కౌంట్స్ నుంచి అతనికి మరియు అతని కుటుంబ సబ్యులకు తెలియకుండా మొత్తం %=ం%.11,49,000/- లను దోచుకొన్నారు. అట్టి దోచుకొన్న డబ్బులను ముద్దాయిలు వారి యొక్క బ్యాంక్ అకౌంటు లకు పంపుకున్నారు. విచారణ లో పసులాది మల్లేష్ గౌడ్ బ్యాంక్ అకౌంటు నకు బాదితుని డబ్బులు జమ అయినట్టు రుజువు కావటంతో, పసులాది మల్లేష్ ను అరెస్ట్ చేయగా అతను, 2) గద్దె రాజు ఇంకా కొంతమంది మంది ముద్దాయిలతో కలిసి ఇట్టి నేరం చేశారని ఒప్పుకొనగా. పసులాది మల్లేష్ గౌడ్ గద్దె రాజు లను అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్టు నందు హాజరు పరుచనైనది. ఇట్టి విచారణ లో పసులాది మల్లేష్ గౌడ్ యొక్క అకౌంటు మీద ఇంకా మరో కేసు గద్దె రాజు మీద ఇంకా నాలుగు కేసులు నేషనల్ సైబర్ క్రైమ్ పోర్టల్ నందు నమోదు అయినట్లు తెలిసింది. అరెస్ట్ : అట్టి కేసును ఛేదించటానికి సైబర్ క్రైమ్ ఖమ్మం పోలీస్ వారు అహర్నిశలు శ్రమించి, సాక్ష్యాధారాలను సేకరించి కేసుని ఛేదించడంలో ముఖ్య పాత్ర వహించిన అధికారులు, సైబర్ క్రైమ్ డిఏస్పీసి హెచ్ ఆర్ వి ఫణిందర్ ఆధ్వర్యంలో రంజిత్ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్,. విజయ్ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, .కృష్ణ రావు, కానిస్టేబుల్, కిషన్ రావు మరియు . నాగేశ్వర రావు, కానిస్టేబుల్ సిబ్బంది ని ఖమ్మం జిల్లా పోలీస్ కమిషనర్ అభినదించినారు.

## తప్పుడు ర్యాంకులతో తల్లిదండ్రులను మోసగిస్తున్నారు

### – ఎంఈఓకి ట్రస్మా వినతిపత్రం

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**




సత్తుపల్లి లో తమవి కార్పొరేట్ స్కూల్స్ అని చెప్పుకునే వారు విజయవాడ, గుడివాడ తదితర ప్రాంతాల్లో 10వ తరగతి చదువుతున్న మెరిట్ విద్యార్థులను తీసుకు వచ్చి పదవ తరగతిపరీక్ష రాయించి ఆ ర్యాంకులు తమ గొప్పగా ప్రచారం చేసుకుంటూ తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని గురువారం ట్రస్మా (తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ) ఆధ్వర్యంలో యాజమాన్యాలు, ఉపాధ్యాయులు సతుపల్లి ఎం ఈ ఓ కు ఫిర్యాదు చేశారు.. ప్రభుత్వ గుర్తింపు లేని శ్రీ చైతన్య స్కూల్ పేరిట అడ్మిషన్లు తీసుకుంటూ తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో అనేక బ్రాంచీలు కలిగిన కార్పొరేట్ పాఠశాల వారు తమకు ఇతర బ్రాంచీలలో వచ్చిన ర్యాంకులను స్థానిక బ్రాంచ్ పేరిట ముద్రించిన కరపత్రంలో ప్రచురించి అవి తమ గొప్పగా తప్పుడు ప్రచారం చేస్తూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులను మోసగిస్తున్నారని ఆరోపించారు.పాఠ్య పుస్తకాలు, ఇతర మెటీరియల్ ఎమ్మార్పీ రేట్లు లేకుండా ముద్రించి నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తూ ఆర్థిక దోపిడికి పాల్పడుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా టాలెంట్ టెస్ట్ లు, అడ్మిషన్ టెస్టు నిర్వహిస్తూ , విద్యార్థుల సామర్థ్యానికి మించిన పరీక్షలు పెడుతూబదనాం చేస్తున్నారు. విద్యార్థులను క్లాసులో వదిలేసి ఉపాధ్యాయులను ఎండ, వాన ,రాత్రి అని కనికరం చూపకుండా అడ్మిషన్ల కోసం ఇళ్ల వెంట తిప్పుతున్నారు .అడ్మిషన్లు తెస్తేనే ఉద్యోగం ఇస్తామని టీచర్లను వేధిస్తున్నారు.ఈ అంశాలపై విచారించి చర్య తీసుకోవాల్సిందిగా ఎంఈఓ రాజేశ్వరరావుకు తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ బాధ్యులు, పాఠశాలల ఉపాధ్యాయులు వినతిపత్రం అందజేశారు. దీనిపై విచారించి చర్య తీసుకుంటానని రాజేశ్వరరావు గారికి హామీ ఇచ్చారు.కార్పొరేట్ కరికులం పేరుతో చేసే మోసాలను నినాదాలు చేశారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు అందని పాటిమీద గుంపు

### –ఎన్నో ఏళ్ల ఎదురుచూపులు అందని సంక్షేమ ఫలాలు..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**





సింగరేణి(కారేపల్లి ఏప్రియల్ 17)కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలు అందక పాటిమీద గుంపు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న సంక్షేమ పథకాలు అందని పరిస్థితి సిపిఎం సర్వే బృందానికి ప్రజలు తమ గోడు ఎల్లబోసుకుంటున్నారు. గ్రామం మొత్తం గిరిజనులు కావడం అంతర్గత రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ లేక వర్షం వస్తే వీధులన్నీ బురదమయం అవుతాయని ప్రజలు చెబుతున్నారని గత 11 సంవత్సరాలుగా పక్క ఇండ్లు ప్రభుత్వం ఇవ్వకపోవడం వలన ఒకే ఇంటిలో ఒకటి నుంచి అనేక ఫ్యామిలీలు నివాసం ఉండవలసి వస్తుందని, రేషన్ కార్డులు అందకపోవడం వలన ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు అనుభవించని పరిస్థితి ఉందని సిపిఎం ప్రతినిధి బృందం ముందు గోస చెప్పుకున్నారు. గ్రామంలో ఎక్కువగా పోడు సాగుదారులు కావడం కరెంటు సమస్య,బోర్లు వేయనీయని పరిస్థితి, రైతు భరోసా, బ్యాంకు రుణాలు సమస్య, రుణమాఫీ కాక ఇబ్బందులు పడటం వీటికి తోడు అటవీ శాఖ వేధింపులు ఉన్నాయని సర్వేలో తేలింది. మిషన్ భగీరథ నీళ్లు రాక తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని మంచినీటి సమస్య పరిష్కరించాలని సర్వేలో ప్రజలు తెలిపారని సిపిఎం సర్వే బృందం వెల్లడించింది. సర్వే బృందంలో సిపిఎం మండల కమిటీ సభ్యురాలు సురభాక ధనమ్మ,శాఖ కార్యదర్శి సర్వయ్య, ధరావత్ వినోద్, ఈసం వీరస్వామి బచ్చల ఎంకన్న కరపటి రాంబాయమ్మ, బచ్చల బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూ భారతి చట్టం...







**-జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా. శ్రీజ**

**-భూ సమస్యల సత్వర పరిష్కారానికి భూ భారతి చట్టం**

**-నేలకొండపల్లి మండల కేంద్రంలో తెలంగాణ భూ భారతి (భూమి హక్కుల) చట్టం-2025 అవగాహన సదస్సును నిర్వహించిన ఇంచార్జ్ కలెక్టర్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):నేలకొండపల్లి, ఏప్రిల్- 17**

రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూ భారతి చట్టమని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. గురువారం ఇంచార్జ్ కలెక్టర్, నేలకొండపల్లి మండల కేంద్రంలోని వాసవి కళ్యాణ మండపంలో రాష్ట్రప్రభుత్వం తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి చట్టం (భూమి హక్కుల రికార్డు చట్టం)-2025 పై అవగాహన సదస్సును అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల కోసం, ప్రత్యేకించి రైతులకు వారి భూములపై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూ భారతి చట్టం ద్వారా దొరుకుతుందని అన్నారు. భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు మీ-సేవలో లాగే దరఖాస్తు చేసుకోవచ్చుని, ఏదైనా సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ధరణిలో వ్యవసాయ సబ్ డివిజన్ పై ఎలాంటి ప్రస్తావన లేదని, భూభారతి చట్టంలో సబ్ డివిజన్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న భూభారతి చట్టం లోని నిబంధనల ప్రకారం రికార్డులను అప్డేట్ చేయడం జరుగుత ుందన్నారు. రైతులు ఇకపై బ్యాంకు రుణాలకు వెళ్ళినప్పుడు భూములకు సంబంధించిన కాగితాలను సమర్పించాల్సిన అవసరం లేదని, భూ భారతి పోర్టల్ లో నమోదైన రికార్డుల ఆధారంగానే బ్యాంకు రుణాలు ఇస్తారని తెలిపారు. భూభారతి చట్టంలోని ముఖ్యమైన అంశాలను ఇంచార్జ్ కలెక్టర్ వివరిస్తూ భూ భారతి చట్టంలో రిజిస్ట్రేషన్ మ్యుటేషన్, సాదా బైనామా కు సంబంధించిన వివరాలు అన్నింటిని రైతులు ఇతర రైతులతో పంచుకోవాలని, చట్టంపై అందరికీ పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. భూభారతి చట్టంలోని అంశాలకు సంబ ంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే ఫిర్యాదులను సమర్పించి పరిష్కరించుకోవచ్చుని, ఒకవేళ రైతులకు ఎవరికైనా న్యాయ సహాయం అవసరమైతే ఉచిత న్యాయ సహాయాన్ని కూడాప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా భూములకు సంబంధించిన అవినీతిని అరికట్టి, రెవెన్యూ శాఖను బలోపేతం చేయడానికి ఉపయోగపడు తుందన్నారు. పాత పోర్టల్ ధరణి నుండి క్రొత్త పోర్టల్ భూ భారతికి షిఫ్ట్ అవుతున్నందున లోటుపాట్లు, ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందుకు వెళ్ళడానికి పైలట్ స్టడీకి రాష్ట్రంలో 4 మండలాలు ప్రభుత్వం ఎంపిక చేసిందని, అందులో మన జిల్లాలో నేలకొండపల్లి మండలాన్ని ఎంపిక చేశారని, ఇది రాష్ట్రం తరపున పెద్ద బాధ్యతని, అందరం కలిసి నెరవేర్చాలని అన్నారు. జిల్లా స్థాయిలో అన్ని మండలాల్లో చట్టంపై అవగాహన కార్యక్రమాలకు కార్యాచరణ చేశామన్నారు. సదస్సుకు హాజరైన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ, భూ వివాదాల పరిష్కారానికి భూ భారతి చట్టం ఉపయోగపడు తుందన్నారు. ధరణి చట్టంతో అనేక సమస్యలు పరిష్కారం కాక లక్షల మంది ఇబ్బందులు పడ్డారని, భూభారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. 18 రాష్ట్రాల భూ చట్టాలు పరిశీలించి, ఎంతోమంది మేధావులు, రైతులు, అధికారుల సూచనలతో భూభారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన గ్రామ పరిపాలన రెవెన్యూ వ్యవస్థను తిరిగి బలోపేతం చేసే విధంగా, గ్రామ పాలనా అధికారులను నియమిం చనున్నదని, దీని ద్వారా రెవెన్యూ వ్యవస్థను పటిష్టం చేయడం జరుగ ుతుందని చైర్మన్ తెలిపారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, రైతుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తారని, సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి భూ భారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలపై రైతులకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. గతంలో ధరణిలో రికార్డుల నిర్వహణ లేదని, ఇప్పుడు రికార్డుల నిర్వ హణ ఉంటుందని, భూమి కలిగిన ప్రతి రైతుకు ఆధార్ కార్డు లాగే భూ ధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని, గతంలో ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే అప్పిల్ వ్యవస్థ లేదని, ఇప్పుడు రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని, ప్రతి అంశం భూభారతి పోర్టల్ ఉంటుందని, ఎవరైనా వారి భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవచ్చని తెలి పారు. భూమి హక్కుల రికార్డు నిర్వహణతో ఎవరు భూమికి యజమానో స్పష్టతవస్తుందన్నారు. హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉండి రికార్డులో లేని వారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరంలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. భూమి హక్కుల రికార్డులు భూ భారతి పోర్టల్ లో అందరికి అందుబాటులో వుంటాయన్నారు. ఎవరైనా భూ హక్కుల రికార్డు సర్టిఫైడ్ కాపీ కావాలంటే భూ భారతిలో ఉన్న ఫారంలో పది రూపాయల ఫీజు చెల్లించి దరఖాస్తు చేయాలని, తహసీల్దార్ సర్టిఫైడ్ కాపీ జారీచేస్తారని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా రైతులు అడిగిన సందేహాలు, సమస్యలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, తహసీల్దార్ తఫజ్జుల్ హుస్సేన్, ఎంపిడివో ఎర్రయ్య, మండల వ్యవసాయ అధికారిణి రాధ, అధికారులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# దండి భాస్కర్ ఆశయ సాధనకు పునరంకితమవుదాం

**- సిపిఐ రాష్ట్ర నేతలు మొహమ్మద్ మౌలానా, జమ్ముల జితేందర్ రెడ్డి**

**- ఏదులాపురంలో ఘనంగా 9వ వర్ధంతి వేడుకలు**

**- కన్నీటి పర్యంతమైన కుటుంబ సభ్యులు**





**ఖమ్మం రూరల్ సూర్య మెజార్ న్యూస్ :**

సిపిఐ నేత... సీనియర్ జర్నలిస్ట్ అమరజీవి దండి భాస్కర్ ఆశయ సాధనకు పునరంకితమవుదామని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి అన్నారు. గురువారం ఏదులాపురం మునిసిపాలిటీ పరిధిలోని ఎదులాపురం లో గల ఆయన స్మారక స్తూపం వద్ద 9 వ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. తొలుత అక్కడ ఏర్పాటు చేసిన అరుణ పతాకాన్ని మొహమ్మద్ మౌలానా ఆవిష్కరించారు. అలాగే రెండు నిమిషాలు మౌనాన్ని పాటించారు. ఈ సందర్భంగా చెరుకుపల్లి భాస్కర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడారు... ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నేతగా పనిచేసిన క్రమంలోనే ఎంతో దూకుడుగా ఉండేవారన్నారు. ఎవరైనా ఏఐఎస్ఎఫ్ పట్ల కక్ష పూరిత భావన కనబరిచి, నేతలపై దాడులకు పాల్పడితే వారిని తిప్పి కొట్టే వారన్నారు. అక్కడి నుంచి మొదలుపెట్టిన తన దూకుడు స్వభావానికి తోడైన కలంతో... ప్రజా సమస్యలపై అధికారులను కదిలించి పేదలకు అండగా నిలిచారన్నారు. అలాగే తను నమ్మిన ఎర్ర జెండా రెపరెపల కోసం నిరంతరం సైనికుడిలా పనిచేశారన్నారు. ఈ నేపథ్యంలో భాస్కర్ తన సాయం కోరి వచ్చిన ప్రతి ఒక్కరికి ఓ పవర్ సెంటర్ల తమ సమస్యను పరిష్కరించే దిక్సూచిగా కనిపించారన్నారు. తను చనిపోతున్నానని తెలిసినప్పటికీ అధైర్య పడకుండా తన దగ్గరకు వచ్చిన వారికి ధైర్యం చెబుతూ ఎర్ర జెండా నే మన అండ అని ఎప్పటికీ రెపరెపలాడేలా కృషి చేయాలని తన మాటలను పలికే వారన్నారు. అంతటి కమిట్మెంట్ కలిగిన క్రియాశీలకమైన ఓ గొప్ప వ్యక్తిని కోల్పోవడం బాధాకరం అన్నారు. ఆయన ఆశయ సాధనకు కృషిచేసినాడే మనం ఇచ్చే ఘనమైన నివాళి అవుతుందని పేర్కొన్నారు . ఇందులో భాగంగా వక్తలు ప్రసంగిస్తుండగా ..తల్లి నారాయణమ్మ, అన్నయ్య దండి సురేష్, తమ్ముడు దండి రంగారావు, కుటుంబ సభ్యులు అభిమానులు ఒక్కసారిగా కన్నీటి పర్యంతమయ్యారు . అనంతరం పలు కుటుంబాలు సిపిఐ పార్టీలో చేరాయి. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ (అన్నయ్య), కార్యవర్గ సభ్యులు షేక్ జానీ మియా, ఎర్ర బాబు , సిద్ధినేని కర్ణ కుమార్, అజ్మీరా రామ్మూర్తి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు పుచ్చకాయల కమలాకర్, ఉన్నం రంగారావు , కృష్ణమూర్తి, ఐ ఏ ఎల్ జిల్లా కార్యదర్శి ఓరుగంటి శేషగిరి, ఐజేయు జిల్లా కార్యదర్శి- ప్రజాపక్షం బ్యూరో ఇంచార్జ్ ఏనుగు వెంకటేశ్వరరావు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు మోహన్ రావు గాదె లక్ష్మీనారాయణ, మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్ , రైతు సంఘం నాయకులు పాసంగుల చందర్రావు, మాజీ ఎంపీపీలు మేళ్లచెరువు లలిత, సైదులు, రిపోర్టర్లు వెంకటేశ్వర్లు , యాస లక్ష్మారెడ్డి, తూమాటి గురుమూర్తి , జక్కంపూడి కృష్ణ, బి. అశోక్, కామల్ల వెంకట్ , తీగల నాగరాజు, సీనియర్ సబ్ ఎడిటర్ షాబాద్ కరుణాకర్ రెడ్డి, ఫ్రీ లాన్స్ రిపోర్టర్- భాస్కర్ మిత్రుడు రామిశెట్టి విజేత, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పిఆర్ఓ ఇస్మాయిల్, జిల్లా కాంగ్రెస్ నాయకులు అంబటి సుబ్బారావు, సురేష్ నాయక్, పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ ప్రద్యుమ్నాచారి పాల్గొన్నారు.



# జూలూరుపాడు కోయ కాలనీ పాఠశాలలో చోరీ

**-బీరువా పగలగొట్టిన గుర్తు తెలియని దుండగులు**

**-మైక్ స్పీకర్స్,క్రీడా వస్తువులు అపహరణ**

**-పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన ఉపాధ్యాయుడు జర్పుల కృష్ణ**

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) -**

జూలూరుపాడు గ్రామంలోని కోయ కాలనీ మండల పరిషత్ పాఠశాలలో చోరీ జరిగింది.పాఠశాల ఉపాధ్యాయుడు జర్పుల కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం గురువారం ఉదయం పాఠశాల విధులకు వచ్చిన తనకు పాఠశాల గదుల తలుపులు విరగగొట్టి ఉన్నాయని విద్యార్థులు తెలపడంతో,వెళ్లి చూశానని ఆఫీస్ రూమ్ లోని బీరువా డోర్ తెరిచి ఉందని మైక్ స్పీకర్లు,స్పోర్ట్స్ కిట్టు ఉన్న ట్రంక్ బాక్సులు పగలగొట్టి అందులోని వస్తువులను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారని, ఆఫీస్ రూమ్ లోని వస్తువులను చిందరవందరగా పడవేసి ఉంచారని పేర్కొన్నారు.చోరీ జరిగిన విషయాన్ని కాంప్లెక్స్ హెడ్మాస్టర్ లక్ష్మీనరసయ్య కు తెలిపానని ఆయన పాఠశాల కు వచ్చి పరిశీలించి ఎంఈఓ జుంకీలాల్ కు సమాచారం ఇవ్వడంతో ఆయన



సూచనలతో జూలూరుపాడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని ఉపాధ్యాయుడు జర్పుల కృష్ణ తెలిపారు.పోలీసులు పాఠశాలకు వచ్చి చోరీ జరిగిన ప్రాంతంలో పరిశీలించారు.

# ఉచిత ఇంటర్మీడియట్, ఎంసెట్ కోచింగ్ ధరఖాస్తుల ఆహ్వానం

**-ప్రతిభ కలిగిన ప్రైవేట్ జూనియర్ కళాశాలల, విద్యాసంస్థలకు అవకాశం**

**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)-**

కార్పొరేట్ కాలేజీ పథకం ద్వారా ప్రతిభావంతులైన గ్రామీణ ప్రాంత పేద విద్యార్థినీ, విద్యార్థులకు 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఉచిత ఇంటర్మీడియట్, ఎ.సెట్ కోచింగ్ అందిచుటకు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని గుర్తింపు పొందిన, విద్యార్థుల పోటీ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాదించిన ప్రఖ్యాతి కలిగిన ప్రైవేట్ జూనియర్ కళాశాలల, విద్యాసంస్థల నుండి ధరఖాస్తులు ఆహ్వానించబడుత న్నాయి. ఆసక్తి కలిగిన కళాశాలలకు ఈ క్రింది అర్హతలు కలిగి ఉండ వలెను. విశాలమైన వసతి భవనములు, కనీస మౌళిక సదుపాయాలు కలిగి ఉండవలెను.నాణ్యతతో నిర్మించిన భవనములు, ధ్వని నియంత్రణ మరియు అగ్ని నివారణ సదుపాయములు కలిగి ఉండవలెను. తరగతులు నిర్వహించుటకుగాను, వసతి సౌకర్యాలు కల్పించుటకుగాను ఇండోర్, ఔట్ డోర్. కార్యక్రమాలు నిర్వహించుటకుగాను మంచి వసతులతో కూడిన భవనములు కలిగి ఉండవలెను.గడిచిన మూడు సంవత్సరములలో కళాశాల ఉత్తీర్ణతా శాతము 90 శాతమునకు పైగా కలిగి ఉంటూ 50 శాతం పైగా ప్రథమ శ్రేణి ఉత్తీర్ణత, డిస్టింక్షన్ కలిగి ఉండవలెను. ఈఏపిసిఈటి (ఈఏఎంసిఈటి) పోటీ పరీక్షలలో అత్యు న్నత ఫలితాలు సాధించి ఉండవలెను. అనుభవజ్ఞులైన అధ్యాపకులు, లైబ్రరి, పూర్తిస్థాయి స్థామర్థ్యం కలిగిన ప్రయోగశాలలు కలిగి ఉండాలి.సివిఎస్ (ఫ్యాకల్టీ యొక్క పరిజ్ఞానమును) కమిటీ వారిచే పరిశీలింపబడును. కళాశాలల ఎంపిక విషయంలో జిల్లా నందలి కళాశాలలు మాత్రమే పరిగణనలోనికి తీసుకొనబడును. ఈ పథకం క్రింద కళాశాలలను కొనసాగించుటకు కళాశాల యొక్క ఫలితాలు, విద్యార్థుల అభిప్రాయ సేకరణ పరిగణనలోనికి తీసుకొనబడును. ధరఖాస్తు చేసుకునటకు ఈనెల 30 ఆఖరు తేదీ.ఆసక్తి కలిగిన కళాశాలలు సైట్ లో చేసుకొని ధరఖాస్తులు రూమ్ నెం. ఎస్ -27, సెకండ్ ఫ్లోర్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, భద్రాద్రి కొత్తగూడెం, ఐ డి ఓ సి, పాల్వంచ నందు సంప్రదించగలరు. ప్రభుత్వ ఆదేశాలననుసరించి ఆన్ లైన్ ద్వారా నమోదు చేసుకున్నటువంటి కళాశాలలు జిల్లా సెలక్షన్ కమిటీ వారి ద్వారా షార్ట్ లిస్ట్ చేయబడును.

# మా ఊరికి త్వరగా రోడ్డు వేయండి

**- అడవి మల్లెలా ప్రజల ఆందోళన**

**-రోడ్డు నిర్మాణం వెంటనే పూర్తి చేయాలి.**

**- అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

మా ఊరికి వెంటనే రోడ్డు నిర్మించాలని అడవి మల్లేల ప్రజలు ఆందోళన చేపట్టారు.బిటీ రోడ్డు నిర్మాణం వెంటనే చేపట్టాలని అఖిల ధర్నా ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. పెనుబల్లి మండలం అడవి మల్లెల గ్రామస్తులు వీఎం బంజర సత్తుపల్లి జాతీయ రహదారి సమీపంలో లంక సాగర్ క్రాస్ రోడ్డుపై బిజెపి, సిపిఎం, బి.ఆర్.ఎస్ నాయకులు ప్రజలతో కలిసి ఆందోళన చేపట్టారు. లంక సాగర్ క్రాస్ రోడ్డు నుండి అడవి మల్లేల గ్రామం వరకు ఉన్న రోడ్డు వెడల్పు చేసే ప్రక్రియలో భాగంగా గత రెండు సంవత్సరాల క్రితం పాత రోడ్డు తవ్వి పనులు ప్రారంభించారని ఇంతవరకు ఆ రోడ్డు పనులు పూర్తి కాలేదని అడవి మల్లేల గ్రామస్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అడివి మల్లెల మాజీ సర్పంచ్ ఆందోళన వ్యక్తం చేశారు. అడవి మల్లెల గ్రామంలోని పిహెచ్సి కి మండల ప్రజలు వెళ్లే మార్గమని ఈ రోడ్డు మార్గం ద్వారానే రోగులు, బాలింతలు, గర్భిణీలు, దుమ్ము ధూళితో వాహనదారులు నాన ఇబ్బందులకు గురవుతున్నారని




వాపోయారు. రోడ్డుపై రాళ్లు తేలి ఉండడంతో వాహనదారులు కిందపడి ప్రమాదాలకు గు ఓ రవుతున్నారని గతంలో అనేక ప్రమాదాలు జరిగాయాని తెలిపారు. క్రాస్ రోడ్డు సమీప ంలో లంక సాగర్ రోడ్డుకు ఇరువైపులా ఉన్న దుకాణాలలో దుమ్ము పేరుకు పోతుందని, అక్కడ నివసించే వారికి శ్వాసకోశ వ్యాధులతో బాధపడుతున్నారని త్వరితగతిన రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని సిపిఎం నాయకులు విట్టల్ రావు విజ్ఞప్తి చేశారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి రోడ్డు పనులు ప్రారంభించక పోతే అఖిలపక్షం ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు చలమాలవీరలరావు, బిజెపి నాయకులు బొర్రా నరసింహారావు, సామాజిక కార్యకర్త కాటిని శ్రీనివాసరావు, చిరంజీవి అడవి మల్లెల గ్రామస్తులు పాల్గొన్నారు.

# జూలూరుపాడు అటవీ రేంజ్ లో పర్యటించిన డిఎఫ్ఓ కిష్టాగౌడ్

**-మండల అటవీ అధికారులకు పలు సూచనలు**



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అటవీ శాఖ అధికారి జి కిష్టాగౌడ్ గురువారం జూలూరుపాడు మండల అటవీ రేంజ్ పరిధిలో పర్యటించారు. డీఎఫ్ఓ కిష్టాగౌడ్ మండలంలోని అనంతారం గ్రామం నుంచి నల్లబండబోడు గ్రామం వరకు నాలుగు కిలోమీటర్ల రహదారికి ఇరువైపులా వేసిన మొక్కలను పరిశీలించారు. అనంతరం వినో నగర్ బీట్ పరిధిలోని నర్సరీ కేంద్రాన్ని సందర్శించారు. వేసవి ఎండలను దృష్టిలో ఉంచుకొని మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించాలని, అటవీలోని జంతువులకు త్రాగు నీటి కొరకు చర్యలు తీసుకొని ప్రతిరోజు పర్యవేక్షించాలన్నారు. అడవుల్లో అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని మండల అటవీ శాఖ అధికారులకు డీఎఫ్ఓ కిష్టాగౌడ్ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఫారెస్ట్ రేంజ్ అధికారి జి ప్రసాదరావు, డిఆర్ఓ నాసుర్ భి, ఎఫ్బిఓ కిషన్, రేఖ,శరణ్, సలీం, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్జేసి కృష్ణను పరామర్శించిన లింగాల కమలరాజు



**ఖమ్మం (సూర్య బ్యూరో):** ఇటీవల శాస్త్ర చికిత్స చేయించు కున్న గుండాల కృష్ణ ను జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల రాజు గురువారం పరా మర్శించారు.కృష్ణ ఇంటికి వెళ్ళిన కమల రాజు చికిత్స కు సంబందించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన తహసీల్దార్ ప్రతాప్



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పెనుబల్లి మండలం వియం బంజరు గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను తహసిల్దార్ గంట ప్రతాప్ గురువారం ప్రారంబించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని, రైతుల పంటకు బోనస్ ఇస్తున్న ఏకైక ప్రభుత్వం అని దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా తాసిల్దార్ గంట ప్రతాప్ అన్నారు. ఈ కార్యక్రమంలో నీలాద్రిశ్వర దేవస్థానం చైర్మన్ చీకటి చిన్న నరసింహారావు, వి యం బంజర్ గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు మిట్టపల్లి కిరణ్ కుమార్, మేకతోటి కాంతయ్య, వంగా నిరంజన్ గౌడ్ ,భూక్య కమల గ్రామ కాంగ్రెస్ నాయకులు భూక్య ప్రసాద్, గోగినేని రమేష్, భూక్య పుల్లయ్య, సిపిఎం నాయకులు చలమాల విట్టల్ రావు,తడికమల చిరంజీవి, అంకంరావు, ఏఈఓ నరేష్, వెలుగు సిసి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.